## క్లుప్తంగా

### ఖని విద్యార్థికి కరాటేలో బంగారు పతకం



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గోదావరిఖనిటౌన్: హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఈ నెల 24న జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో గోదావరిఖని నారాయణ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థి కత్రోజు ధీమన్ ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించాడు. పాఠశాల ప్రిన్సిపాల్ రజనీ, వైస్ ప్రిన్సిపాల్ సౌభాగ్య, తిరుమల, పీఈటీ నాగరాజు, కరాటే మాస్టర్ శ్రీనివాస్ మంగళవారం విద్యార్థిని అభినందించారు.

### పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఓదెల: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో జి.సత్తయ్య కోరారు. మంగళవారం ఓదెల మోడల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఎంపీవో వాజీద్, మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ ఎండీ జావీద్, కార్యదర్శి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రైతులు నియమాలు పాటించాలి

కమాన్‌పూర్: రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం చెల్లించే మద్దతు ధర పొందడానికి నియమ నిబంధనలు పాటించాలని కమాన్‌పూర్ ఏఎంసీ సెక్రటరీ ఈర్ల సురేందర్, ఏవో ప్రమోద్‌కుమార్, పీఏసీఎస్ సీవో తిమ్మరాజు సంతోష్‌కుమార్ తెలిపారు.

### అంతర్గాం పీహెచ్‌సీ సందర్శన



పేషెంట్‌తో మాట్లాడుతున్న జెడ్పీటీసీ

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జెడ్పీటీసీ ఆముల నారాయణ ఆకస్మికంగా సందర్శించారు. ప్రస్తుతం వైరల్ జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉండడంతో పీహెచ్‌సీలో రోగులకు అందిస్తున్న వైద్యసేవలు, ఔట్ పేషెంట్ల సంఖ్య, మందుల లభ్యత, పరిసరాల పరిశుభ్రత అంశాలపై మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌కుమార్‌తో చర్చించారు. అనంతరం పీహెచ్‌సీలోని పలువురు రోగులను పరామర్శించారు. వైద్యసేవలపై ఆరా తీశారు. పెద్దంపేట ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేశ్ ఉన్నారు.

### సేవారత్న అవార్డుకు బొజ్జ శ్రీనివాస్ ఎంపిక



అవార్డు ఎంపిక పత్రంతో బొజ్జ శ్రీనివాస్

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన బొజ్జ శ్రీనివాస్ సేవారత్న అవార్డుకు ఎంపికై నట్లు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ బీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలకు శ్రీనివాస్ సేవారత్న అవార్డుకు ఎంపికై నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 15న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో శ్రీనివాస్ అవార్డు అందుకోనున్నారు.

### పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ బాలాజీరావు

సుల్తానాబాద్‌రూరల్: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా తీసుకోవాలని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లిలో మంగళవారం స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. దేవమ్మ, ఎంపీడీవో శశికళ, ఎంపీటీసీ విజయ ఉన్నారు.

### పదోన్నతి పొందిన కార్యదర్శులకు సన్మానం

సుల్తానాబాద్: పదోన్నతి పొందిన పంచాయతీ కార్యదర్శులను ఎంపీపీ బాలాజీరావు, ఎంపీడీవో శశికళ అభినందించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. ఎంపీవో ఫయాజ్ అలీ పాల్గొన్నారు.



కాల్వశ్రీరాంపూర్: ఊశన్నపల్లెలో..



రామగిరి: కల్వచర్లలో..



ఓదెల: బాయమ్మపల్లెలో..

## గణపయ్యకు ప్రత్యేక పూజలు

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా కొలువైన గణనాథులకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు నైవేద్యాలు సమర్పించారు. వినాయక మండపాల్లో మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



యైటింక్లయిన్‌కాలనీ:108 నైవేద్యాలు సమర్పించిన భక్తులు



కమాన్‌పూర్: గుండారంలో కుంకుమ పూజలు



సుల్తానాబాద్‌లోని గణేశ్‌నగర్‌లో..



రామగుండం: అన్నదానంలో మనాలి ఠాకూర్

## ‘తొమ్మిదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశా’

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి నియోజకవర్గాన్ని తొమ్మిదేళ్లకాలంలో ఎంతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం సబ్బితం, రంగాపూర్, దేవునిపల్లి, అందుగులపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పాలనలో వివక్షకు గురైన ప్రాంతాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకున్నామన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో సాగుతున్న అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు మాయమాటలతో మోసగించేందుకు వస్తున్నారని వారి మాటలు నమ్మొద్దన్నారు.

**మా కాలనీ సంగతేంటి?**

రంగాపూర్ పంచాయతీ పరిధిలోని దాసరి భూమయ్య కాలనీలో అభివృద్ధి పనులు సాగడం లేదని కాలనీవాసులు ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. కాలనీలో ఇళ్ల నిర్మించుకున్న స్థల సమస్యను పరిష్కరించాలని మొత్తుకున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. పెద్దపల్లి–మంథని మార్గంలో ఉన్న శ్రీరాంనగర్ కాలనీవాసులు రంగాపూర్ పంచాయతీకి వెళ్లాలంటే మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోందని, తమ శ్రీరాంనగర్‌నే కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దాసరి

నాయకులు పార్టీ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, నాయకులు అనంతరెడ్డి, నర్సింహారెడ్డి, చంద్రారెడ్డి, కొయ్యడ సతీశ్, కిషన్, చుంచు సదయ్య, నారాయణ, మహేశ్ ఉన్నారు.

**చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి**

జూలపల్లి: చాకలి ఐలమ్మ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దాపూర్‌లో స్థానిక బస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ రమాదేవి, సర్పంచ్ నర్సింహయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, సర్పంచ్ కంకణాల భారతి జ్యోతిబసు, వైస్ చైర్మన్ రమేశ్, రజక సంఘం నాయకులతోపాటు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ధర్మారం: పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్మారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం నిరవధిక సమ్మె చేశారు. మండలంలోని అన్ని పాఠశాల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

జూలపల్లి: న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఏడు రోజులుగా చేస్తున్న మధ్యాన్న భోజన కార్మికుల సమ్మె మంగళవారం కొనసాగింది. స్థానిక ఎంఈవో కార్యాలయం



జూలపల్లి: నిరసన తెలుపుతున్న కార్మికులు

ఎదుట నిరసన శిబిరంలో కార్మికులు నిరసన తెలిపారు. సంఘం మండల అధ్యక్షురాలు కళావతి, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కార్మికులు లత, చంద్రకళ, మున్నాభి, అంజమ్మ, మాధవి ఉన్నారు.

## సంక్షిప్త వార్తలు

**✦నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి**

యైటింక్లయిన్‌కాలనీ: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని గోదావరిఖని టూటౌన్ సీఐ వేణుగోపాల్ కోరారు. గణేశ్ మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అసభ్యకరమైన నృత్యాలు, ప్రదర్శనలు జరగకుండా, మద్యం, మత్తు పదార్థాలు సేవించిన వారు లేకుండా ఉండేలా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలని సూచించారు. అసాంఘిక కార్యకాలపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు.

రామగిరి: మండలంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జన వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై రవి ప్రసాద్ సూచించారు.

**✦మూడు గ్రామాల్లో వైద్యశిబిరం**

ఎలిగేడు: మండలంలోని రాములపల్లి, లోకపేట, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో మంగళవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా, డాక్టర్ కేశవరెడ్డి, సీహెచ్‌వో విజయేందర్‌రెడ్డి, డాక్టర్ శ్రావణి, హెచ్ఎస్‌లు పాల్గొన్నారు.

**✦ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడికి సన్మానం**

రామగిరి: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణిగుంట ప్రవీణ్‌ను సోమవారం సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బానోత్ కర్ణ నాయక్ మంగళవారం సన్మానించారు. నూతనంగా ఎన్నికైన ప్రవీణ్‌ను బెల్లంపల్లిలో కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

**✦రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి**

ముత్తారం: పెద్దపల్లిలో అక్టోబర్ 2న జరిగే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ముత్తారం, కాల్వశ్రీరాంపూర్ ఎస్సైలు మధూసూదన్‌రావు, తాడవేన శ్రీనివాస్ కోరారు. ముత్తారంలోని కాసర్లగడ్డలో స్థానికులకు రక్తదానం శిబిరం గురించి వివరించారు.

**✦సెల్‌ఫోన్ అప్పగింత**

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన శంకరయ్య సెల్‌ఫోన్ పోయిందని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంకటకృష్ణ సూచనలతో సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్ గుర్తించి రికవరీ చేసి బాధితుడికి అందజేశారు.

**✦మత్స్యకార సొసైటీ డైరెక్టర్ పదవికి రాజీనామా**

కమాన్‌పూర్: కమాన్‌పూర్ మత్స్యకార సొసైటీ సంఘం డైరెక్టర్ పదవికి రాజీనామా చేసినట్లు లక్ష్మీనారాయణ ప్రకటించారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొసైటీ ఎన్నికల్లో నామినేషన్‌లు వేయకుండా కొంత మంది బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నిక సజావుగా జరగకుండా తమ అనుచర వర్గంతో కొందరు పదవులు కైవసం చేసుకున్నారన్నారు. నూతనంగా ఏర్పడిన సంఘంలో డైరెక్టర్‌గా కొనసాగలేనని, పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**✦స్వచ్ఛతాహీ 2కె రన్**

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో స్వచ్ఛతాహీ కార్యక్రమంలో భాగంగా 2కె రన్ నిర్వహించారు. ఇంటింటా పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి అన్నారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

**✦పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లక్ష్మణ్**

మంథని: పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంథనికి దుమ్మని లక్ష్మణ్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దె లింగయ్య ప్రకటించారు. సోమవారం హైదరాబాద్ ఉప్పల్‌లో పెరిక సంఘం భవన్‌లో జరిగిన సమావేశంలో లక్ష్మణ్‌ను ఎన్నుకున్నారు.

**✦మౌలిక సదుపాయాలకు పెద్దపీట**

సుల్తానాబాద్: కాలనీలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసేందుకు అధికారుల ప్రోత్సాహం ఉందని కమిషనర్ మల్లికార్జున్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 6వవార్డులో రూ..3లక్షల నిధులతో సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్ ఉన్నారు.

**✦ఆటోలకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు**

మంథని: మంథని మైత్రి ఆటో యూనియన్‌లోని ఆటోలకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను ఎస్సై కిరణ్ మంగళవారం అంటించారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు రేపాక శంకర్, కోశాధికారి అశోక్, వరప్రసాద్ కార్యవర్గ సభ్యులు ఎస్‌కే గౌస్, రాజు పాల్గొన్నారు.

**✦అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు**

మంథని: అంగన్‌వాడీల ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా మంగళవారం మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ మంథని మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్, నాయకులు బాబు రవి, గడిపెల్లి మల్లేశ్, చందు, గట్టయ్య ఉన్నారు.

## వినాయక మండపాలకు విరాళం



పూజల్లో పాల్గొన్న వెంకటస్వామి

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని పలువాడల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల నిర్వాహకులకు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు, సుందరం ట్రస్టు వ్యవస్థాపకుడు బోనాల వెంకటస్వామి మంగళవారం రూ.20వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో జంగపెల్లి లక్ష్మణ్, చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి పాల్గొన్నారు.

## గోమాతకు పూజలు

సుల్తానాబాద్: పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో గోమాతకు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. వినాయకుడిని కూరగాయలతో అలంకరించారు. పూజారి పారువెల్ల రామ్మూర్తి శర్మ పూజలు చేశారు.

## బీ–థర్మల్ పునరుద్ధరణకు నిధులు కేటాయించండి



విన్నవిస్తున్న కార్పొరేటర్లు

రామగుండం: పట్టణంలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం గల బీ–థర్మల్ విద్యుత్ కేంద్రం పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని, సాధ్యం కాని పక్షంలో నూతన విద్యుత్ కేంద్రం స్థాపనకు డైరెక్టర్ల బృందం చర్యలు చేపట్టాలని కార్పొరేటర్లు కోరారు. ఈ మేరకు మంగళవారం బీ–థర్మల్ అతిథి గృహంలో జెన్‌కో డైరెక్టర్ల బృందం ప్రతినిధులకు స్థానిక కార్పొరేటర్లు కౌశిక లత, కన్నూరి సతీశ్‌కుమార్‌తో పాటు కౌశిక హరి, సలీంబేగ్ వినతిపత్రం అందజేశారు.

## టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేయాలి



నిరసన తెలుపుతున్న డీవైఎఫ్ నాయకులు

గోదావరిఖనిటౌన్: గ్రూప్–1లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేయాలని డీవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంగళవారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కొంటు సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యంతోనే గ్రూప్–1 ప్రిలిమనరీ పరీక్ష రద్దు అయిందని, ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు. అభ్యర్థులు కోచింగ్ తీసుకొని ఆర్థికంగా నష్టపోయారన్నారు. కన్వీనర్ కృష్ణప్ప, కోకన్వీనర్ సురేశ్, నాయకులు శివకుమార్, రాజ్‌కుమార్, కల్పన, లావణ్య, హమీదా, సంధ్యారాణి, కావ్య పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లు

కోల్‌సిటీ: నగరపాలక సంస్థలోని పారిశుధ్య కార్మికులకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత రక్షణ కిట్లను నగర మేయర్ బంగి అనిల్‌కుమార్ మంగళవారం పంపిణీ చేశారు. కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, శంకర్ నాయక్, కన్నూరి సతీశ్, బాల రాజ్‌కుమార్, ధాతు శ్రీనివాస్, సూపరింటెండెంట్ మనోహర్, నాయకులు సలీం, మురళీధర్‌రావు, యాకయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యామ్ సుందర్, సునీల్ పాల్గొన్నారు.

**కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి**

కోల్‌సిటీ: పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్‌కుమార్ అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు. అడ్డగుంటపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, వైద్యులు మాణికేశ్వర్‌రెడ్డి పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, శంకర్‌నాయక్, కన్నూరి సతీశ్, బాల రాజ్‌కుమార్, ధాతు శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు, సూపరింటెండెంట్ మనోహర్, నాయకులు మురళీధర్‌రావు పాల్గొన్నారు.



రక్షణ కిట్లు అందజేస్తున్న మేయర్ అనిల్‌కుమార్

## ఇసుక లారీలతో రోడ్డు ధ్వంసం

- ముత్తారంలో కాంగ్రెస్ నాయకుల ధర్నా

ముత్తారం: ఇసుక లారీలతో రోడ్డు ధ్వంసమై ప్రయాణం నరకంగా మారి, ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని మంగళవారం ముత్తారంలో కాంగ్రెస్ మండలశాఖ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఓడెడ్ నుంచి మంథనికి, అడవిశ్రీరాంపూర్ నుంచి ఖమ్మంపల్లి మీదుగా మంథనికి వెళ్లే ప్రధాన రహదారులు ఇసుక లారీల తాకిడికి పూర్తిగా దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముత్తారంలోని కాసార్లగడ్డ వద్ద ఇసుక లారీలతో రోడ్డు గుంతగా మారి, వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అసహనం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ముత్తారం ఎస్సై మధూసుధన్‌రావు సంఘటన స్థలానికి చేరుకొని కాంగ్రెస్ నాయకుల ధర్నాను విరమింపజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకులు తూటి రఫీ, గాదం శ్రీనివాస్, ఎడవేని సంపత్, అల్లం కుమారస్వామి, కొల విజయ్, అనుము గోపి పాల్గొన్నారు.



నాయకులను అదుపులోకి తీసుకుంటున్న ఎస్సై

## చెత్త రీసైక్లింగ్‌పై అవగాహన

కోల్‌సిటీ: గోదావరిఖని గౌతమనగర్‌లోని డీఆర్‌సీ సెంటర్‌లో మంగళవారం తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు చెత్త రీసైక్లింగ్‌పై మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు అవగాహన కల్పించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల్లో భాగంగా గౌతమినగర్‌లోని కంపోస్టు యార్డ్, డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్లను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా చెత్తను విభజించడం, తడి చెత్త నుంచి కంపోస్టు తయారు చేయడం, పొడి చెత్త కేంద్రం నిర్వహణ తదితర అంశాలపై డిప్యూటీ కమిషనర్‌తోపాటు ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మీర్జా సిరాజ్ బేగ్ పాల్గొన్నారు.

## బహుజనులు రాజ్యాధికారం సాధించాలి

కాల్వశ్రీరాంపూర్: బహుజనులు రాజ్యాధికారం సాధిస్తేనే నిరుద్యోగం, పేదరికం, అసమానతలు దూరమవుతాయని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. మండలంలోని పందిల్లలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించి విరాళాలు సేకరించి ఏనుగు గుర్తుకు ఓటేసి బహుజనులకు రాజ్యాధికారం తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు కుమ్మరికుంట రవికుమార్, జిల్లా నాయకులు రియాజ్, కిరణ్, రాము, శారద, సంపత్, శ్రీకాంత్, సుమలత, మహేందర్, నాగరాజు, ఈశ్వర్, విక్రాంత్, వినోద్, ఆనందం, ఆదిత్య పాల్గొన్నారు.

**చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళి**

సుల్తానాబాద్: వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. రజక సంఘం నాయకులు బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్‌పటేల్, మండల కోశాధికారి అల్లెపు చంద్రశేఖర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చాతరాజు రమేశ్, మహేందర్, తిరుపతి, రాజు, రజక సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, శివ పాల్గొన్నారు



ప్రచారంలో దాసరి ఉష

**బీఎస్పీలో చేరిక**

ఓదెల: ఓదెల బీఎస్పీ కార్యాలయంలో 30మంది బీఎస్పీలో చేరగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష కండువా కప్పి ఆహ్వానించారు. బీఎస్పీ మండల నాయకులు రాచర్ల నవీన్, కళ్యాణపు మహేశ్, బీరం రవి, సది, శివ, అశోక్ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి



కోల్‌సిటీ: నివాళి అర్పిస్తున్న మేయర్ అనిల్‌కుమార్



సుల్తానాబాద్‌రూరల్: రేగడిమద్దికుంటలో..



సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో..



మంథని: పూలమాల వేస్తున్న ఆర్డీవో

సుల్తానాబాద్/మంథని/జ్యోతినగర్/ధర్మారం/కాల్వశ్రీరాంపూర్/రామగిరి/సుల్తానాబాద్‌రూరల్/గోదావరిఖనిటౌన్/ఫెర్టిలైజర్‌సిటీ/కోల్‌సిటీ/కమాన్‌పూర్/ఓదెల: చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ఈ మేరకు మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

## పోస్టర్ విడుదల

గోదావరిఖనిటౌన్: ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలూ) ఆధ్వర్యంలో అక్టోబర్ 1న హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య కళా నిలయంలో జరిగే సెమినార్‌కు సంబంధించిన పోస్టర్‌ను గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో ఐలు రాష్ట్ర కార్యదర్శి చందాల శైలజ విడుదల చేశారు. కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోషిక ప్రకాశ్, న్యాయవాదులు ఎరుకల ప్రదీప్‌కుమార్, బి.అనురాధ, రామ్‌టెంకి శ్రీనివాస్, సాన మురళి, షానవాజ్, ప్రసన్న, రేష్మ, వరలక్ష్మి, భాగ్య, ఆస్మా, సుల్తానా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ ఆసుపత్రిలో నిత్య అల్పాహారం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా ఉన్న రోగులు, వారి బంధువులకు నిత్య అల్పాహారాన్ని అందించేందుకు లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ముందుకొచ్చారు. జిల్లా ఆసుపత్రి ఆవరణలో మంగళవారం ఉచిత అల్పాహార పంపిణీని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్‌తో పాటు లయన్స్‌క్లబ్ ప్రతినిధులు విజయ, వెంకటరమణారెడ్డి, బాబురావు, జయపాల్‌రెడ్డి, శశాంక, సాదుల వెంకటేశ్వర్లు, రమేశ్, రాంచంద్రారెడ్డి, తిరుమల్, మొయిద్ ఉన్నారు.



అల్పాహారం అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు